# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

బుధవారం | 11 జూన్ 2025 | పేజీలు 8


# అర్హులందరికీ సదరం ధ్రువీకరణ పత్రాలు

**జారీలో వైద్యులు మానవత చూపాలి: సీతక్క**



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో అర్హులైన దివ్యాంగులందరికీ సదరం ధ్రువీకరణపత్రాలు ఇవ్వాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క సూచించారు. ఎలాంటి వైకల్యం ఉంది, ఎంత శాతం మేర వైకల్యం ఉంది అనే అంశాన్ని వైద్యులు పక్కాగా గుర్తించి మానవతతో వాటిని జారీ చేయాలన్నారు. హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో సదరం ధ్రువీకరణపత్రాల జారీకి సంబంధించి మంగళవారం వైద్యులకు నిర్వహించిన వర్క్‌షాపులో మంత్రి ముఖ్యఅతిథిగా

-2లో

# సామాజిక బాధ్యతతో... పాత్రికేయులు విధులు నిర్వర్తించాలి

**శిక్షణా తరగతుల ముగింపులో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి..**

- ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..
- పారదర్శకత, ప్రజలకు సేవా దృక్పథంతో జర్నలిస్టులు విధులు నిర్వహించాలి..
- పత్రికా రంగంలో నూతన చట్టాలపై అకాడమీ చైర్మన్ పాత్రికేయులకు అవగాహన..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 10..** మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా తమని తాము అప్డేట్ చేసుకుంటూ తమ వృత్తిలో రాణించేందుకు పాత్రికేయులకు ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. మంగళవారం నాంపల్లి లోని మీడియా అకాడమీలో నిర్వహిస్తున్న మేడ్చల్ మల్కాజిగిర జిల్లా పాత్రికేయులకు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావులతో కలిసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత విలువలతో కూడిన వృత్తి జర్నలిజమని, నిజాయితీ పారదర్శకతతో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే జర్నలిస్టులు విధులు నిర్వర్తించాలని అన్నారు.. నూతన టెక్నాలజీని వినియోగించుకుని పాఠకులను ఆకర్షించే విధంగా వార్తలను సేకరించాలని అన్నారు.. పత్రికా రంగంలో వచ్చిన నూతన చట్టాలపై చైర్మన్ పాత్రికేయులకు అవగాహన కల్పించారు..

-2లో



మీడియా అకాడమీ కార్యక్రమంలో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

# నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

**భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**



**హైదరాబాద్ పెన్ పవర్:** రైతులను మోసం చేస్తున్న నకిలీ విత్తన కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులు పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చేలా కంపెనీలతో చర్చించి తగిన న్యాయం చేయాలని కోరారు. సీడ్ కంపెనీల అక్రమాలతో మోసపోయిన గద్వాల జిల్లా రైతులు స్థానిక భారాస నేత విజయ్‌కుమార్ కురువ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నందినగర్‌లో మంగళవారం కేటీఆర్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. సీడ్ కంపెనీలు చేసిన మోసంతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆవేదనను విన్న కేటీఆర్.. గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సీడ్ కంపెనీలతో చర్చలు నిర్వహించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.

# తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం దిల్లీలో తాకట్టు

**సీఎం రేవంత్‌రెడ్డిపై భాజపా ఎంపీ కె.లక్ష్మణ్ ధ్వజం**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్నికల సమయంలో అలవిగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి.. వాటి అమలును గాలికొదిలేయడంతో అన్ని వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని భాజపా రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం దిల్లీలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. "18 నెలల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 46 సార్లు దిల్లీకొచ్చారు. ప్రతి చిన్న పనికీ అధిష్ఠానంపై ఆధారపడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దిల్లీలో తాకట్టు పెడుతున్నారు. తెలంగాణ ప్రజలు ఏదైనా సహిస్తారు కానీ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడితే సహించరు. కొత్త మంత్రులకు శాఖలు కూడా కేటాయించుకోలేని స్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... ప్రభుత్వ బండిని ముందుకు తీసుకెళ్లలేకపోతోంది. దీనివల్ల రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయడం లేదు. పింఛన్లు పెంచడం లేదు. డీఏలు, పీఆర్‌సీలు ఇవ్వడం లేదు. రైతులకు భరోసా ఇవ్వలేదు" అని లక్ష్మణ్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా 11 ఏళ్ల మోదీ పాలనపై ఆయన ప్రశంసలు కురిపించారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ... ప్రతి రంగంలో దేశాన్ని నంబర్ వన్‌గా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు.



మీడియా అకాడమీ కార్యక్రమంలో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

# సామాజిక బాధ్యతతో... పాత్రికేయులు విధులు నిర్వర్తించాలి

## శిక్షణా తరగతుల ముగింపులో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి..

- ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..
- పారదర్శకత, ప్రజలకు సేవా దృక్పథంతో జర్నలిస్టులు విధులు నిర్వహించాలి..
- పత్రికా రంగంలో నూతన చట్టాలపై అకాడమీ చైర్మన్ పాత్రికేయులకు అవగాహన..



ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 10..** మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా తమని తాము అప్డేట్ చేసుకుంటూ తమ వృత్తిలో రాణించేందుకు పాత్రికేయులకు ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. మంగళవారం నాంపల్లి లోని మీడియా అకాడమీలో నిర్వహిస్తున్న మేడ్చల్ మల్కాజిగిర జిల్లా పాత్రికేయులకు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావులతో కలిసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత విలువలతో కూడిన వృత్తి జర్నలిజమని, నిజాయితీ పారదర్శకతతో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే జర్నలిస్టులు విధులు నిర్వర్తించాలని అన్నారు.. నూతన టెక్నాలజీని వినియోగించుకుని పాఠకులను ఆకర్షించే విధంగా వార్తలను సేకరించాలని అన్నారు.. పత్రికా రంగంలో వచ్చిన నూతన చట్టాలపై చైర్మన్ పాత్రికేయులకు అవగాహన కల్పించారు..

-2లో

### వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా ఉండాలి: అదనపు కలెక్టర్..

ప్రెస్ అకాడమీలో నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపుకు హాజరైన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకొని తమ వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని సమాజం పట్ల తమ వంతు బాధ్యతను పాత్రికేయులు నిర్వర్తించాలని అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అభివృద్ధి పురోగతిపై అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా ప్రస్తుత 70 శాతం జిహెచ్ఎంసి పరిధిలోకి మారడం జరిగిందని అన్నారు.. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోళ్ళు, మూడు నెలలకు సరిపడా సన్నబియ్యం పంపిణీ వంటి ప్రభుత్వ పథకాలు కొనసాగుతున్నాయని పథకాల పురోగతిపై వివరణ ఇచ్చారు.. అనంతరం అదనపు కలెక్టర్ పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులకు ప్రెస్ అకాడెమీ చైర్మన్ సర్టిఫికెట్లు అందజేశారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శిక్షణ తరగతులను బోధించారు.





శిక్షణా తరగతులకు హాజరైన పాత్రికేయులతో అతిథులు..

# అర్హులందరికీ సదరం ధ్రువీకరణ పత్రాలు

- మొదటి పేజి తరువాయి

పాల్గొన్నారు. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, సదరం డైరెక్టర్ సాయి కిశోర్, ఎయిమ్స్, గాంధీ, ఉస్మానియా, నిమ్స్‌లోని పలు విభాగాధిపతులు, వైద్యనిపుణులు హాజరయ్యారు. సీతక్క మాట్లాడుతూ “ఎలాంటి పొరపాట్లు జరగకుండా వైద్యులు ఓర్పు, నేర్పుతో, మానవత్వాన్ని జోడించి వైకల్య పరీక్షలు నిర్వహించాలి. సర్టిఫికెట్లు ఇవ్వకపోతే దివ్యాంగులు నష్టపోతారు” అని మంత్రి అన్నారు.

# గ్రూప్2 నియామకాల తర్వాతే.. గ్రూప్3 సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పోస్ట్ పోన్

**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రూప్ 3 సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది.గ్రూప్ 3 సర్టిఫికేషన్ వెరిఫికేషన్ వాయిదా వేసింది టీజీపీఎస్సీ . గ్రూప్ 2 నియామకాలు పూర్తయిన తర్వాతే గ్రూప్ 3 సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ నిర్వహించాలని టీజీపీఎస్సీ ప్రకటించింది. బ్యాక్ లాగ్ పోస్టులతో సమస్య రాకుండా ఉండాలనే ఉద్దేవంలో గ్రూప్ 3 సర్టిఫికెట్స్ వెరిఫికేన్ వాయిదా వేసింది టీజీపీఎస్సీ 1388 పోస్టుల కోసం గ్రూప్-3 సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ జూన్ 18, 2025 నుండి జులై 8, 2025 వరకు, రిజర్వ్ డే జులై 9 నిర్వహించాలని ఇప్పటికే షెడ్యూల్ చేసింది. గ్రూప్ 2 నియామకాలు చేపడితే మిగిలిన బ్యాక్ లాగ్ పోస్టులతో సమస్య రాకుండా ఉండేందుకు గ్రూప్ 3 సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ వాయిదా వేసినట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. గతంలో గ్రూప్-3కి సంబంధించి 1,388 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెల్సిందే. దానికి సంబంధించి రాత పరీక్ష నిర్వహించి ఫలితాలను మార్చి 15న విడుదల చేసింది. తాజాగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యూల్‌తో పాటు అందుకు హాజరయ్యే అభ్యర్థుల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది.



## వైకాపా మహిళల నిరసన

హైదరాబాద్ పెన్ పవర్: రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై వైకాపా మహిళా విభాగం నిరసన తెలియచేసింది. మంగళవారం నాడు తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం వద్ద ఉన్న అంబేద్కర్ కూడలి వద్ద నిరసనకు దిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా. మహిళలపై అత్యాచారాలు అఘాయిత్యాలు హత్యలను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ మహిళలు తమ నిరసనను అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి తమ గోడును తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ రోజున మాట్లాడుతూ మహిళలను అన్ని విధాల ఆదుకుంటానని చెప్పి ప్రస్తుతం పట్టించుకో పోవటము ఎంతవరకు సమంజస%శీ% అంటూ ప్రశ్నించారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందా అంటూ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి మహిళలకు తగు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి పార్టీ మహిళా నాయకులు మరియు కార్యకర్తలు సామాన్య మహిళలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్ పై పోలీసులకు ఫిర్యాదు చేసిన బద్వేలు తెలుగుదేశం పార్టీ మహిళలు

హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్ర రాజధానిపై దుష్ప్రచార దాడి చేయించినందుకు, మహిళల శీల హననం చేయించినందుకు, అమరావతిలో అధికంగా ఉన్న బీసీ ఎస్సీ మహిళలను అవమానించినందుకు, ప్రముఖ బౌద్ధ క్షేత్రం పై దాడి చేయించినందుకు, కుంభకోణాల నుంచి ప్రజాదృష్టిని మళ్లించేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్న జగన్ పై చర్యలు తీసుకోవాలని బద్వేల్ నియోజకవర్గ తెలుగు మహిళలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## విద్యార్థి దశ నుంచి ఉత్తమజీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలి

హైదరాబాద్ పెన్ పవర్: జీవితంలో విజయాలు సాధించడం అంత సులభమైన విషయం కాదని ప్రతి విజయం వెనుక కఠోర శ్రమ అంకితభావం దాగి ఉంటాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు.

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్య ద్వారానే వికాసం సాధ్యమవుతుందని అన్నారు. నేడు అన్ని రంగాల్లో ఉన్నతులుగా ఉన్న వ్యక్తులు కష్టపడి చదివి క్రమశిక్షణతో పైకి వచ్చినవారే నన్నారు. విద్యార్థి దశ నుంచి ఉత్తమమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యా సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డేంజర్‌లో మగజాతి:ఈ 5 రకాల క్యాన్సర్లు ఎక్కువగా వస్తున్నాయి..!



హైదరాబాద్ పెన్ పవర్:క్యాన్సర్..ఇప్పుడు భారత్?లో తీవ్రమైన ప్రజారోగ్య సమస్య. ముఖ్యంగా పురుషులలో క్యాన్సర్ క్రమంగా పెరుగుతోంది. నోటి, ఊపిరితిత్తులు, అన్నవాహిక క్యాన్సర్లు ప్రబలంగా ఉన్నాయి. పొగాకు, కాలుష్యం, జీవనశైలి కారకాల వల్ల క్యాన్సర్ బారినపడుతున్నారు. జీవనశైలి మార్పులు, పొగాకు ,మద్యం వాడకం, పర్యావరణ కారకాలు వంటి అనేక అంశాలు క్యాన్సర్ పెరుగుదలకు కారణమవుతున్నాయి.

**ఊపిరితిత్తుల క్యాన్సర్**

సిగరెట్లు, బీడీలు, పొగ లేని పొగాకు వినియోగం ఊపిరితిత్తుల క్యాన్సర్ కు ప్రధాన కారణం. వాయు కాలుష్యం, వృత్తిపరమైన ప్రభావం, కుటుంబ చరిత్ర కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ మరో కారణం. భారతదేశంలో పురుషులలో క్యాన్సర్ సంబంధిత మరణాలకు ఇది ప్రధాన కారణాలలో ఒకటి.

**నోటి క్యాన్సర్**

పొగాకు నమలడం, ధూమపానం, గుట్కా, పాన్ మసాలా, అరెకా గింజలు, మద్యం సేవించడం వంటి కారణాలతో నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాం ఎక్కువ. ఇవి నోటి కుహరం, నాలుక, చిగుళ్ళు, పెదవులు,గొంతును ప్రభావితం చేస్తాయి. నోటి క్యాన్సర్ కేసుల్లో ప్రపంచంలోనే భారత్ రెండవ స్థానంలో ఉంది. చాలా కేసులు ఆలస్యంగా గుర్తించబడి చికిత్స మరింత కష్టతరం మారుతోంది.

**ప్రోస్టేట్ క్యాన్సర్**

ప్రోస్టేట్ క్యాన్సర్ .. ప్రధానంగా 50 ఏళ్ల పైబడిన పురుషులలో వస్తుంది. వయస్సు, కుటుంబ చరిత్ర, ఆహారపు అలవాట్లు (అధిక కొవ్వు ఆహారం) ప్రోస్టేట్ క్యాన్సర్ కు ప్రధాన కారణాలు. భారత్ లో ప్రోస్టేట్ క్యాన్సర్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ముందస్తు పరీక్షలు, అవగాహనతో గుర్తించి చికిత్స చేయవచ్చు.

**పెద్దప్రేగు, పురీషనాళ క్యాన్సర్**

జీవనశైలి మార్పులు, తక్కువ ఫైబర్ తీసుకోవడం, అధిక కొవ్వు కలిగిన ఆహారం, ఊబకాయం, శారీరక శ్రమ లేకపోవడం, ధూమపానం ,మద్యం సేవించడం వంటివి పెద్ద ప్రేగు క్యాన్సర్ కు దారి తీస్తాయి. దీనికి దోహదపడతాయి. వంశపారంపర్యం కూడా కొంతమందిలో కారణం కావచ్చు.పశ్చిమ దేశాలలో సాధారణంగా కనిపించే ఈ క్యాన్సర్, భారత్ లో కూడా పట్టణ ప్రాంతాలలో పెరుగుతోంది.

**అన్నవాహిక క్యాన్సర్**

పొగాకు ,మద్యం వినియోగం, ఊబకాయం, దీర్ఘకాలిక యాసిడ్ రిఫ్లక్స్ వంటివి అన్నవాహిక క్యాన్సర్‌కు ప్రధాన ప్రమాద కారకాలు.భారత్ లో ఐదు అత్యంత సాధారణ క్యాన్సర్లలో ఇది ఒకటి. ఇది స్త్రీలకంటే పురుషులలో ఎక్కువగా వస్తుంది. ఈ క్యాన్సర్లు రాకుండా నివారించాలంటే.. ఆరోగ్యకరమైన జీవనశైలి, ధూమపానం , మద్యం సేవించడం వంటి మానుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం, సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం.

# రెండు నెలల్లో 95% పెరిగిన డిఫెన్స్ స్టాక్.. కీలక పరిణామం గురించి తెలుసా..?



హైదరాబాద్ పెన్ పవర్: ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత స్టాక్ మార్కెట్లలో డిఫెన్స్ స్టాక్ హంటింగ్ కొనసాగుతోంది. చాలా మంది ఇన్వెస్టర్లు తమ పెట్టుబడి బడ్జెట్లకు అనుకూలమైన డిఫెన్స్ షేర్ల కొనుగోలుకు ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో అనేక రక్షణ రంగ స్టాక్స్ స్వల్ప కాలంలోనే 100 శాతం వరకు పెరుగుదలను చూశాయి. పైగా అనేక కంపెనీలకు ఇటీవల దేశవిదేశాల నుంచి వస్తున్న కొత్త ఆర్డర్ల వెల్లువ ఇన్వెస్టర్లను ఈ రంగంలోని కంపెనీలపై ఓ కన్నేసి ఉంచేలా చేస్తున్నాయి. ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది పరాస్ డిఫెన్స్ కంపెనీ షేర్ల గురించే. ఈ కంపెనీ షేర్ల ధర ఒక్కోటి మార్చి 3న దాదాపు రూ.835 వద్ద ఉండగా.. కేవలం రెండు నెలల కాలంలో ఈ డిఫెన్స్ స్టాక్ షేర్లు 95 శాతం ర్యాలీతో రూ.1637 స్థాయికి చేరుకున్నాయి. అలాగే గడచిన ఆరు నెలల కాలంలో షేర్ 44 శాతం వరకు రాబడిని అందించింది. అలాగే ఐదేళ్ల కాలంలో కంపెనీ షేర్లు ఏకంగా 230 శాతం మెగా రాబడిని ఇన్వెస్టర్లకు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం పరాస్ స్టాక్ ఫోకస్ లో కొనసాగటానికి ఒక కారణం ఉంది. అదేంటంటే కంపెనీ యాజమాన్యం షేర్లను స్ప్లిట్ చేసేందుకు ప్లాన్ చేయటమే. సమీప భవిష్యత్తులో కంపెనీ షేర్లు రెండుగా విభజించబడనున్నాయని తెలుస్తోంది. ఇది కంపెనీ షేర్లలో లిక్విడిటీని పెంచటంతో పాటు ఎక్కువ మంది ఇన్వెస్టర్లకు అందుబాటు స్థాయిల్లోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. కంపెనీ తన షేర్లను ఇలా విభజించటం ఇదే తొలిసారి కావటం గమనార్హం. ఫలితాల విషయానికి వస్తే పరాగ్ డిఫెన్స్ మార్చితో ముగిసిన నాల్గవ త్రైమాసికంలో నికర లాభం రూ.19.7 కోట్లుగా నమోదైంది. ఇది ఏడాది ప్రాతిపదికన 97 శాతం పెరుగుదల.

# పుట్టపర్తి అభివృద్ధి కోసం మనమంతా కలసి కట్టుగా పనిచేద్దాం

**హైదరాబాద్ పెన్ పవర్:**పుట్టపర్తి పట్టణాభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే పల్లె సింధురా రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులకు ,ప్రభుత్వ మున్సిపల్ అధికారులకు సూచించారు. పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఓబులపతి అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత మున్సిపల్ సమావేశాల్లో ప్రజల సమస్యలపై చర్చించిన అంశాలు పరిష్కారం కానప్పుడు ఈ సమావేశాలు ఎందుకని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడని సమావేశాలు పెట్టీ కాలాన్ని వృధా చేయడం మంచిది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పొందుపరిచిన అజెండా అంశాలు తమకు తెలియకుండా పెట్టడం మంచిది కాదని పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేయడంతో ఈ విషయంపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పందించి స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియకుండా అజెండా పెట్టడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. పాలకవర్గం మెజార్టీ సభ్యుల అంగీకారం ప్రకారం కౌన్సిల్ సమావేశాన్ని రద్దు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు మందకోడిగా సాగుతూ ఉండడాన్ని ఎమ్మెల్యే తప్పు పట్టారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం తో పాటు మున్సిపల్ పాలకవర్గం తీవ్ర అలసత్వం వల్ల పుట్టపర్తి అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతోందని తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని భావించామన్నారు. ఈ పాలకవర్గ అలసత్వంతో పాటు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి జరగడం లేదని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇప్పటికైనా పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు కలిసికట్టుగా పనిచేయాల్సిన బాధ్యత ఉందని సూచించారు. బాబా జయంతి వేడుకలకు సరైన ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి పనులు తదితర పనుల ఆమోదం కోసం ప్రణాళికలు సిద్ధం చేసి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు వెళ్లాలని మున్సిపల్ అధికారులకు , పాలకవర్గానికి సూచించారు. ఇకపై పుట్టపర్తి లోని ఆయా వార్డుల సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధుల ఆమోదంతోనే అభివృద్ధి పనులు అజెండాలో చేర్చాలని తెలిపారు. గత మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో చర్చించిన అంశాలు ఇప్పటివరకు పరిష్కారం కాకపోవడంపై మున్సిపల్ ఇంజనీర్ స్వాతి ఇతర అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవి తిరిగి పునరావతమైతే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎక్కడ చూసినా అపరిశుభ్రంగా ఉన్నాయని వీటి పనితీరు మెరుగుపరచాల్సిన బాధ్యత మున్సిపల్ కార్మికులపై ఉందన్నారు. వీటిపై పర్యవేక్షణ లోపించడం వల్ల పారిశుధ్యం పనులు సక్రమంగా అమలు కావడంలేదని ఇందుకు శానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య బాధ్యత వహించాలని పేర్కొన్నారు. పుట్టపర్తి శానిటరీ ఇన్స్పెక్టర్ పనితీరుపై ఎమ్మెల్యే తీవ్రంగా మందలించారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు పుట్టపర్తి నగరానికి వచ్చే రహదారులన్నీ గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. పుట్టపర్తి పడమర గేటు వైపు రహదారి వెంటనే మరమ్మతులు చేసేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పనులు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే కమిషనర్ కు ఆదేశించారు. అదేవిధంగా ప్రధాన రహదారులతో పాటు కాలనీలో వీధిలైట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పుట్టపర్తి రహదారుల్లో ఉన్న డివైడర్లకు రంగులు వేయించాలని తెలిపారు. పుట్టపర్తి లో పారిశుధ్యం సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో సుందరీకరణ పనులు ఆ ప్రాంతంలోని రహదారుల పనుల మరమ్మతులు చేపట్టి పుట్టపర్తిని సుందరికరణ పట్టణంగా తీర్చిదిద్దాలని సూచించారు. చిత్రావతి రోడ్డు హారతి ఘాట్, కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జ్ సమీపంలో ఇంకా గుర్తించిన ప్రాంతాల్లో మరుగుదొడ్లు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు సూచించారు. కొన్నిచోట్ల మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నప్పటికీ వాటికి తాళం వేసి నిరుపయోగంగా ఉంచడాన్ని ఆ శాఖ అధికారులను తీవ్రంగా మందలించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులు పోయిందని తెలిపారు. బాబా వేడుకలు మరో నాలుగు మాసాలలో ఉన్నాయని పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి సుమారు 10 లక్షల మందికి పైగా బాబా భక్తులు పుట్టపర్తికి విచ్చేస్తారని తెలిపారు.

ఆ జనాభా కు సరిపోయే విధంగా మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత పుట్టపర్తి మున్సిపల్ యంత్రాంగంపై ఉందన్నారు. సత్య సాయి బాబా 100 వ జయంతోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పుట్టపర్తి అభివృద్ధి కోసం రూ.105 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ గారికి ,జిల్లా కలెక్టర్ చేతన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బాబా శత జయంతి ఉత్సవాలకు స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో వారి సూచన మేరకు అభివృద్ధి పనులు చేపట్టే విధంగా అధికారులు ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, టిడిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప చౌదరి , లక్ష్మీపతి ,కౌన్సిలర్లు వెంకటరమణ ,నాగమణి ,జయప్ప , టిడిపి కౌన్సిలర్లు పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ లో వైన్స్ షాపుపై కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యం

- **షాపును మూసేసి తాళాలు వేసుకుని వెళ్లిపోయిన వైనం**
- **పోలీసులు, ఎక్సైజ్ శాఖ ఆఫీసర్లకు వైన్ షాప్ నిర్వాహకులు ఫిర్యాదు**

**హైదరాబాద్ పెన్ పవర్:**వైన్స్ వ్యాపారుల నుంచి ఎమ్మెల్యే మామూళ్ల వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు, దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న నేపథ్యంలో మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని నార్కట్ పల్లి రోడ్డులో ఉన్న వైన్స్ షాపును మంగళవారం కాంగ్రెస్ నాయకులు మూసేసి తాళాలు వేసుకుని వెళ్లిపోయారు. మద్యం వ్యాపారులు ఎమ్మెల్యే ఇంట్లో ఆయనతో మాట్లాడుతున్న సమయంలో ఆ వైన్స్ షాపులో పార్ట్నర్ గా ఉన్న ఓ వ్యక్తే రహస్యంగా వీడియో తీశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తూ నిర్వాహకులతో గొడవకు దిగారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యంగా ఆ వైన్ షాప్ పై దాడి చేసి సిబ్బందిని బయటకు పంపి తాళం వేసుకుని వెళ్లిపోవడంతో ఈ మామూళ్ల వ్యవహారం కాస్త మరింత హాట్ టాపిక్ గా మారింది. వైన్ షాప్ నిర్వాహకులు స్థానిక పోలీసులకు, ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. కాగా ఈ మామూళ్ల

వ్యవహారంలో తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ఇప్పటికే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేక, దళిత ఎమ్మెల్యే అయినందునే కొందరు వ్యక్తులు తనపై ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నారని వివరణ ఇచ్చారు.

# బద్వేలు ఖాజీ 2 గా మౌల్వి మహమ్మద్ రఫి

**హైదరాబాద్ పెన్ పవర్:** బద్వేలు ఖాజీ 2గా మౌల్వి మహమ్మద్ రఫిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో మంగళవారం ఆయన పలువురు ముస్లిం పెద్దల సమక్షంలో బాధ్యతలు చేపట్టారు.అనంతరం టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతు బద్వేలు పట్టణంలో ముస్లిం జనాభా అధికంగా వున్న దృష్ట్యా వారి సౌకర్యార్థం అదనంగా మరొక ఖాజీ వుంటే బాగుంటుందని తెలపడంతో,ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడమైందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కట్టుబడి వుందన్నారు.వారి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు వెంగళరెడ్డి,షేక్ మహబూబ్ బాష, తెలుగుయువత కడప పార్లమెంట్ ఉపాధ్యక్షులు జహంగీర్ బాష, టిడిపి మైనారిటీ పట్టణాధ్యక్షులు ఎస్ ఎం బాష,జమాల్ వలి ( అమీర్ సాహెబ్ ), రసూల్,ఆవాజ్ నాయకులు ఎస్ ఏ సత్తార్, ఖాదర్ వలి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# కట్టుకున్న భార్యని అనుమానంతో హత్య చేసిన భర్త

**రాచకొండ కమిషనరేట్ సరూర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంఘటన**

**హైదరాబాద్ పెన్ పవర్:** తూర్పుగోదావరి జిల్లా కొమ్మనపల్లి గ్రామానికి చెందిన మరియాదాస్(35) భార్య అమృత(30) కలిసి గత మూడు సంవత్సరాలుగా సరూర్ నగర్ లోని భాగ్యనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. భార్య భర్తలు ఇద్దరికీ ఒకరు పై ఒకరు అక్రమ సంబంధాలు ఉన్నాయని తరచూ గొడవలు పడుతుంటారు.

రెండు రోజులు బయటకు వెళ్తున్నానని చెప్పి బయటికి వెళ్లిన భర్త ఈరోజు ఉదయం ఇంటికి రాగానే ఫోన్ మాట్లాడుతున్నావని గొడవ పెట్టుకుని భార్య అమ్ములను చున్నీతో బిగించి హత్య చేసి అనంతరం మామ అర్జున్ కు తెలపడంతో ఇంటికి వెళ్లిన తండ్రి కూతురు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ,నిందితున్ని అదుపులోకి తీసుకున్న సరూర్నగర్ పోలీసులు.

# నరేంద్రమోడీ పాలనలో నేరుగా పేదలకు సంక్షేమ పథకాలు : కిషన్ రెడ్డి



**విజయవాడ జూన్ 10:** నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాలనలో సంక్షేమ పథకాలన్నీ నేరుగా పేదలకు అందుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా అవినీతి లేకుండా దేశాన్ని ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. “ఒక్క రూపాయి అవినీతి కూడా జరగలేదని, పారదర్శక పాలనకు మోడీ ప్రభుత్వం ఉదాహరణ” అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. 29 శాతం ఉన్న పేదరికాన్ని 11.28 శాతానికి తగ్గించామని, గతంలో ఢిల్లీ నుంచి రూ.100 వస్తే రూ. 85 దళారీలు దోచుకునేవారు అని అన్నారు. పన్నుల విధానంలో సమగ్రమైన మార్పులు తీసుకొచ్చామని తెలియజేశారు. జిఎస్టి వచ్చిన తర్వాత అవినీతి, మోసాలు తగ్గాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో అరుదైన దృశ్యం...

నాగుపాము ను మింగి ప్రాణంతీసి వదిలేసిన జేరిపోతు...

**హైదరాబాద్ పెన్ పవర్:** చందుర్తి మండలం లింగంపేటలో అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. మల్లెపుట్ట ప్రాంతంలో నాగుపాము, జేరిపోతు ఫైటింగ్ చేశాయి. దాదాపు రెండు మీటర్ల పొడవు ఉన్న జేరిపోతు, మీటర్ పొడవున్న నాగుపామును మింగేసింది. కాసేపటికి మళ్ళీ వదిలేసింది. దీంతో నాగుపాము ప్రాణాలు కోల్పోయింది. నాగుపాము ను మింగి ప్రాణం తీసిన జేరిపోతు అక్కడి నుంచి పారిపోయింది. ఈ దృశ్యాన్ని అక్కడున్న యువకుడు తన మొబైల్ లో చిత్రీకరించాడు. పొడవైన జేరిపోతు నాగుపామును మింగి బయటకు తీసిన దృశ్యాన్ని చూసిన వారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# తీన్మార్ మల్లన్న కుట్ర ఇది

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తనపై కుట్ర చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్. కావాలని సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ చేసి తన పరువుకు భంగం కలిగిస్తున్నారంటూ.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని.. తుంగతుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యకర్తలు ఇతర పనుల నిమిత్తం వచ్చినట్లు వచ్చి, తనతో మాటలు కలిపి, మాటల సందర్భంలో మాట్లాడిన మాటలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి తన పదవికి తనకు అప్రతిష్ట తెచ్చే పనులు చేస్తున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# పెండింగ్ పనులపై ఎమ్మెల్యే మండిపాటు

**హైదరాబాద్ పెన్ పవర్:**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం బాలానగర్ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి ప్రజా సమస్యలపై పాదయాత్ర చేశారు. అనంతరం బాలనగర్ వార్డు కార్యాలయంలో అసోసియేషన్ సభ్యులు అందించిన వినతి పత్రాలను స్వీకరించి, సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని సూచించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ పెడుతున్న పనుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు మంజూరైన ఎందుకు ఆపుతున్నారని అధికారుల పైన ఫైర్ అయ్యారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో మౌలిక వస్తువుల కల్పనలో పెద్దపీట వేస్తున్నామని త్వరలోనే పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

# కెమికల్ ట్యాంకర్ లో అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** శామీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓఆర్ఆర్ పై నుంచి కెమికల్ ట్యాంకర్ సోమవారం నాడు కింద పడింది .మంగళవారం ఉదయం క్రేన్ సాయంతో ట్యాంకర్ ను తొలగిస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.దీంతో అప్రమత్తమై సిబ్బంది వెంటనే
ఫైర్ స్టేషన్ కి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పారు.మేడ్చల్ ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ అటువైపు వాహనాలు వెళ్లకుండా బార్కేట్లు ఏర్పాటు చేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని పోలీసులు తెలిపారు.

# 146 కోట్లకు చేరుకున్న భారత దేశ జనాభా

న్యూఢిల్లీ జూన్ 10
: 2025 సంవత్సరంలో భారత దేశ జనాభా 146 కోట్లకు చేరుకుంటుందని ఐక్యరాజ్యసమితి ఓ నివేదిక రిలీజ్ చేసింది. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలుస్తుందని యూఎన్ డెమోగ్రాఫిక్ రిపోర్టులో తెలిపారు. దేశంలో పునరుత్పత్తి శాతం(%ఖీవతీఅ్రీఞఎ జతీఅంఱం%) పడిపోయినట్లు ఆ రిపోర్టులో వెల్లడించారు. యూఎన్ఎఫ్‌పీఏ 2025 స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్టులో ఈ విషయాన్ని తెలిపారు. లక్షల సంఖ్యలో జనం ఫెర్టిలిటీ లక్ష్యాలను అందుకోవడం లేదని ఆ రిపోర్టులో చెప్పారు. ఇది నిజమైన సంక్షోభంగా మారుతోందని, దీనికి గల కారణాలు కూడా భిన్నంగా ఉన్నాయని, శృంగారం.. కాంట్రాసెప్షన్, ఫ్యామిలీ అంశాల్లో అవగాహన మారడం వల్ల ఈ సమస్య తలెత్తినట్లు ఆ రిపోర్టులో తెలిపారు.భారత్‌లో ఫెర్టిలిటీ రేటు తగ్గిందని, ఆ రేటు 1.9 శాతానికి తగ్గినట్లు రిపోర్టులో వెల్లడించారు. ఆ రేటు కనీసం 2.1గా ఉండాల్సి ఉంది. అంటే భారతీయ మహిళలు సగటున తక్కువ మంది పిల్లలకు జన్మనిస్తున్నట్లు అంచనా వేశారు. బర్త్ రేట్ స్లోగానే ఉన్నా.. దేశంలో యువత జనాభా బాగానే ఉన్నట్లు



పేర్కొన్నారు. 0 నుంచి 14 ఏళ్ల వారి సంఖ్య 24 శాతంగా, 10 నుంచి 19 ఏళ్ల వారి సంఖ్య 17 శాతంగా, 19 నుంచి 24 వరకు 26 శాతంగా ఉన్నట్లు తేల్చారు. 15 నుంచి 64 ఏళ్ల వర్కింగ్ గ్రూపులో ఉన్నవారి సంఖ్య 68 శాతంగా ఉన్నట్లు తెలిసింది. 65 ఏళ్లు దాటిన వారి సంఖ్య ఏడు శాతంగా ఉంది. అయితే భవిష్యత్తులో వయోవృద్ధుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.2025లో పుట్టిన వారి జీవన కాల అంశాన్ని నిర్ధారించారు. సగటున మగవాళ్లు 71 ఏళ్లు, ఆడవాళ్లు 74 ఏళ్లు బ్రతికే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేశారు. భారత జనాభా త్వరలో 150 కోట్లకు చేరుకుంటుందని, ఆ తర్వాత 170 కోట్ల వరకు వెళ్తుందని, అయితే మరో 40 ఏళ్లలో ఆ జనాభా తరుగుదల స్టార్ట్ అవుతుందని రిపోర్టులో పేర్కొన్నారు.

# ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

మంగళవారం జిల్లా కలెక్టర్ దుబ్బాక పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలోని అన్ని వైద్యవిబాగాల రూములను, సంభంధిత వైద్యసంభందిత వైద్యపరికరాలను పరిశీలించి వాటిపనితీరును తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వారికి అందిస్తున్న వైద్యాసేవలపై ఆరాతీయగా డాక్టర్స్ టైంకు వచ్చి చూస్తున్నారని, అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నారని రోగులు తెలిపారు. ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో అన్ని రకాల అత్యాధునిక వైద్య సేవలు ఉచితంగా పేద ప్రజలకు అందిస్తున్నందున ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రజలు ఈ ఆస్పత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రసూతి వార్డ్ ని పరిశీలించి రోజుకు ఎన్ని ప్రసవాలు చేస్తున్నారని, వాటిలో ఎన్ని సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని తెలుసుకొని సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు చేయాలని అన్నారు. టాయిలెట్స్ ను పరిశీలించి ఆస్పత్రిలో ఎంతమంది సానిటేషన్ వర్కర్లు పనిచేస్తున్నారని అడిగి ఆస్పత్రిలో వైద్యంతో పాటు సానిటేషన్ కూడా చాలా ముఖ్యమని సానిటేషన్ కార్యక్రమాలు రెగ్యులర్ గా నిర్వహించి ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ నిర్వాహకులను ఆదేశించారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హాబ్ ను పరిశీలించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఇందులో అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నందున నిర్ణీత సమయంలోగా రక్తపరీక్షలు నిర్వహించి ఫలితాలను అందించాలని అన్నారు. ఆరోగ్యశ్రీ కౌంటర్ ప్రజలకు అందుబాటులో




ఉండేలా చెయ్యాలి. విదుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రి వెనకాల ప్రహరీ గోడ నిర్మాణం, సెప్టిక్ ట్యాంక్ సమస్య, ఆక్సిజన్ ప్లాంట్ వర్కింగ్ పోసిషన్ లోకి తెచ్చేలా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. అన్ని విభాగాల్లో డాక్టర్లు, నర్సులు ఇతర సిబ్బంది ఆసుపత్రిలో మీ విధులు సక్రమంగా నిర్వహించాలని రోగులకు అందించే వైద్య సేవల కోరకు ఎలాంటి సదుపాయాలైన కల్పిస్తానని ఏ ఒక్క రోగికి సైతం ఇబ్బంది కలగకుండా వైద్య సేవలు అందించాలని డాక్టర్స్ మరియు ఆసుపత్ర సూపరింటిండెంట్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ హేమరాజ్ సింగ్, ఆయా విభాగాల డాక్టర్లు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం తయారు చేయాలి:



హైదరాబాద్ పెన్ పవర్: ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని తయారు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వంట చేసే సిబ్బందికి సూచించారు. జిల్లాలోని అన్ని కేజీబీవీలు, బాలికల రెసిడెన్షియల్ హాస్టళ్లలో వంట చేసే 90 మంది సిబ్బందికి రామడుగు మండలం వెదిర గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై సిబ్బంది వంట చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. శిక్షణలో భాగంగా వంట సిబ్బంది తయారుచేసిన భోజనాన్ని రుచి చూశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంట సిబ్బంది వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటిస్తూ వంటగది పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వంట చేసేందుకు పరిశుభ్రమైన నీరు వాడాలని, నాణ్యతతో కూడిన భోజనం తయారు చేయాలని అన్నారు. డైట్ మెనూలో పేర్కొన్న విధంగా వివిధ రకాల పిండి వంటలు, ఫలహారం వంటివి రుచికరంగా చేయాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రకారం వంట చేయాలని సూచించారు. కేజీబీవీలలో స్థలం ఉన్నందున వంటకు ఉపయోగకరమైన కరివేపా వంటి మొక్కలు నాటాలని, స్వీట్ పొటాటో వంటి పాదులు వేయాలని, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేశ్వరి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, కేజీబీవీ ప్రిన్సిపాల్ కవిత పాల్గొన్నారు.

# మధిర ఆర్టీసీ డిపో అభివృద్ధి పనులకు రూ 8.5 కోట్లు మంజూరు



హైదరాబాద్ పెన్ పవర్: మధిర ఆర్టీసీ డిపో అభివృద్ధి పనులకు గాను రూ 8.5 కోట్లు మంజూరు అయ్యాయి. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హజరవుతారు. త్వరలో మధిర డిపోకు ఎలక్ట్రికల్ బస్సులు రానున్నాయి. సుదూర ప్రాంతాలకు సర్వీసులు నడిపేందుకు మధిర ఆర్టీసీ డిపో కేంద్రంగా మారనుంది.

# హైదరాబాద్ - స్టైల్ తత్వ 5వ ఎడిషన్‌ను ప్రకటించిన ఎఫ్ఎల్ఓ

హైదరాబాద్ పెన్ పవర్: బీ ఎఫ్ఐసీసీఐ లేడీస్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎల్ఓ) హైదరాబాద్ చాప్టర్ నిర్వహించే సిగ్నేచర్ ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ స్టైల్ తత్వ ఐదవ ఎడిషన్ జూన్ 13%-%14 తేదీలలో ..... హాల్ 2లో నిర్వహించనున్నట్టు మీడియా సమావేశంలో ప్రకటించారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శన ఉంటుంది. ఈ రెండు రోజుల ఎగ్జిబిషన్‌లో దేశవ్యాప్తంగా 205 ప్రదర్శకులు పాల్గొంటున్నారు. ఫ్యాషన్, డెకర్, హ్యాండ్‌లూమ్, ఆభరణాలు, హోమ్ లివింగ్, కళాత్మక ఉత్పత్తులు లాంటి విభాగాల్లో విస్తృత శ్రేణి ఉత్పత్తులు ప్రదర్శించనున్నారు. 10,000 మందికిపైగా సందర్శకులు వచ్చే అవకాశం ఉంది. అధికారిక వాట్సాప్ క్రియేటివ్ చూపిన వారికి ప్రవేశం ఉచితం. లేకపోతే రూ.100 చెల్లించాల్సి ఉంటుంది. ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం




జూన్ 13 ఉదయం 10:30 గంటలకు హైదరాబాదు మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి చేతుల మీదుగా జరుగుతుంది. గెస్ట్ ఆఫ్ హానర్‌గా ఎఫ్ఎల్ఓ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి పూనమ్ శర్మ మరియు సెలబ్రిటీ డ్రేపింగ్ ఆర్టిస్ట్ డాలీ జైన్ ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. మీడియా సమావేశానికి ఫెమినా మిస్ ఇండియా 2023, మిస్ వరల్డ్ టాప్ 20 ఫైనలిస్ట్ నందిని గుప్తా గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ, "ఇంటర్నేషనల్ బ్యూటీ కాంటెస్ట్‌లా, ఇది కూడా బ్రెయిన్‌తో కూడిన బ్యూటీ ప్రదర్శన. మహిళలు నిర్వహించే, ఉద్దేశంతో కూడిన ఈ ప్రదర్శన చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది," అని చెప్పారు.

# నమో యాప్‌లో 15 ప్రశ్నలతో జన్-మాన్ సర్వే

హైదరాబాద్ పెన్ పవర్:

భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సాధించిన విజయాలు, 140 కోట్ల మంది భారతీయుల ఆశీర్వాదాలు, సమిష్టి భాగస్వామ్యంతో భారతదేశం వివిధ రంగాలలో వేగవంతమైన మార్పులను చూసిందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సమిష్టి విజయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడంతో పాటు, ప్రజల మనస్సులలోని సుపరిపాలనను పరీక్షించాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు .నమో యాప్‌లో 15 ప్రశ్నలతో కూడిన జన్-మాన్ సర్వే ప్రారంభించారు. వివిధ రంగాలకు సంబంధించిన ఈ ప్రశ్నలకు సమాధానాలను ఉపయోగించి, మోదీ ప్రభుత్వం ప్రజల పరీక్షను ఎంత బాగా ఎదుర్కొందో తెలుసుకుంటారు. గత 11 సంవత్సరాలుగా జరిగిన సంక్షేమ, అభివృద్ధి పట్ల తన భావాలను, విశ్వాసాన్ని సోషల్ మీడియా %ఠ% పై పోస్ట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం సుపరిపాలన, పరివర్తనపై స్పష్టమైన దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే సూత్రాలతో మార్గనిర్దేశం చేసిన ఎన్డీఏ ప్రభుత్వం వేగం, స్థాయి , సున్నితత్వంతో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల కేంద్రీకృత, సమ్మిళిత, సమగ్ర పురోగతిపై దృష్టి కేంద్రీకరించింది. నేడు, భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదు, వర్తమాన పరిస్థితులు, డిజిటల్ ఆవిష్కరణ వంటి కీలక అంశాలపై ప్రపంచ స్వరంగా భారత్ మారింది. "సమిష్టి విజయం పట్ల గర్విస్తున్నాము. అదే సమయంలో, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే ఆశ, విశ్వాసం, కొత్త సంకల్పంతో మేము ముందుకు సాగుతున్నాము" ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రభుత్వ పనితీరుని ప్రజలు ఎలా చూస్తున్నారనే దానిపై జన్ మాన్ సర్వే చేపట్టారు. ప్రధానమంత్రి నమో యాప్‌లో ప్రారంభించిన జన్-మాన్ సర్వే గురించి సమాచారాన్ని పంచుకున్నారు. గత 11 సంవత్సరాలలో అనేక సానుకూల మార్పులు జరిగాయని, జీవన సౌలభ్యాన్ని ప్రోత్సహించామని రాశారు. ఈ సర్వేలో పాల్గొనాలని ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సర్వేలో వివిధ రంగాలకు సంబంధించిన ప్రశ్నలు ఉన్నాయి. ఉదాహరణకు, మొదటి ప్రశ్న ఉగ్రవాదంపై భారతదేశం కఠినమైన వైఖరికి సంబంధించినది.

సర్వేలో అడిగిన ప్రశ్నలు:

1. గత దశాబ్దంలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారతదేశం విధానం ఏమిటి?

2. ఒక పౌరుడిగా, జాతీయ భద్రతా సవాళ్లకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం తీసుకుంటున్న కఠినమైన వైఖరితో మీరు ఎంత సురక్షితంగా భావిస్తున్నారు?

3. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ స్వరం ఇప్పుడు గతంలో కంటే ఎక్కువగా వినబడుతుందని, గౌరవించబడుతుందని మీరు నమ్ముతున్నారా?

4. గత సంవత్సరంలో మీరు ఏ డిజిటల్ ఇండియా ఉత్పత్తి లేదా సేవను ఎక్కువగా ఉపయోగించారు?

5. మహిళలపై దృష్టి సారించిన ప్రశ్న ఏమిటంటే, మహిళల నేతృత్వంలోని అభివృద్ధికి అత్యంత ముఖ్యమైన సంస్కరణగా మీరు ఏమి చూస్తున్నారు?

6. యువతను అనుసంధానించడానికి, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా లేదా విద్యలో సంస్కరణలు యువతకు అవకాశాలను ఎంతవరకు పెంచాయి?

7. వ్యాపారవేత్తలకు ప్రశ్న ఏమిటంటే: మేక్ ఇన్ ఇండియా తయారీ రంగంపై ఎలాంటి ప్రభావం చూపిందని మీరు అనుకుంటున్నారు?

8. జాతీయవాదం, సంస్కృతి ద్వారా ప్రేరణ పొందిన వ్యక్తులకు ప్రశ్న ఏమిటంటే, మీరు ఎలా గర్వంగా భావిస్తున్నారు?

9. ప్రజా సమస్యలకు సంబంధించిన అంశాలపై స్థానిక, జాతీయ ప్రజా ప్రతినిధుల ఉనికి లేదా జవాబుదారీతనం గురించి మీ అంచనా ఏమిటి?

ప్రస్తుతం ప్రతిపక్షాలు భారతదేశ దౌత్యం గురించి ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. కాబట్టి ఈ సర్వే ద్వారా ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునే ప్రయత్నం జరిగింది. పురుషుల నుండి మహిళల వరకు వృద్ధుల వరకు, సుపరిపాలన నుండి వ్యాపారం వరకు ప్రతి వర్గం అభిప్రాయాలను సర్వేలో చేర్చారు. అభివృద్ధి చెందిన భారతదేశంలో మౌలిక సదుపాయాలు, ప్రజల భాగస్వామ్యం అనే ఆలోచన గురించి కూడా కొన్ని ప్రశ్నలు ఉన్నాయి. సర్వేలో పాల్గొన్న వారికి ఆన్‌లైన్ సర్టిఫికెట్లు కూడా వెంటనే జారీ చేయడం జరుగుతుంది. తద్వారా సర్వేలో పాల్గొన్న వారి పూర్తి రికార్డు నిర్వహించడం జరుగుతుంది. సాధారణంగా, ఎన్నికల సమయంలో, ప్రభుత్వం లేదా పార్టీలు తమ ప్రజా ప్రతినిధుల అంతర్గత రిపోర్ట్ కార్డులను సిద్ధం చేస్తాయి. కానీ మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ ముఖ్యమైన దశలో, ప్రధాని మోదీ ప్రభుత్వంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేల రిపోర్ట్ కార్డును సిద్ధం చేయాలనుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల అంచనాలను అందుకుంటుంటే, స్థానిక ప్రతినిధుల పట్ల ప్రజల వైఖరి ఎలా ఉందో ప్రధాని మోదీ చూడాలనుకుంటున్నారు. అందుకే సర్వేలో దీని కోసం ఒక ప్రశ్నను చేర్చారు.

## తిరుమలలో అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:**
తిరుమలలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. శ్రీవారి పాదాలు, శిలా తోరణం సమీపంలోని అటవీ ప్రాంతంలో మంటలు రావడంతో భక్తులు సమాచారం అందించారు. దీంతో సకాలంలో స్పందించిన అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. మంటలు కారణంగా పొగ వ్యాపించాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా టీటీడీ అధికారులు చర్యలు చేపట్టారు.

## అనుమానంతో పెట్రోల్ పోసి చంపేశాడు...

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఏపీలోని బాపట్ల జిల్లాలో సంచలనంగా మారింది. బాపట్ల మండలం చెరువుజమ్ములపాలెంకు చెందిన హరీష్, సుభాషిణిలకు 2014లో వివాహమైంది. వీరికి ఇద్దరూ పిల్లలున్నారు. అయితే గత కొంతకాలంగా కాపురంలో కలహాలు మొదలయ్యాయి. తరుచూ గొడవపడుతుండేవారు. హరీష్ బందువులు సుభాషిణి ప్రవర్తన గురించి లేనిపోని మాటలు చెప్పారు. దీంతో ఆమెను అనుమానించడం మొదలు పెట్టాడు. అయితే సుభాషిణిది కూడా అదే గ్రామం కావడంతో ఆమె బంధువులు వచ్చి ఆమెను పుట్టింటికి తీసుకెళ్తామని చెప్పారు. అయితే తనకు ఎటువంటి అనుమానం లేదని చెప్పాడు. హరీష్ మాటలు నమ్మిన సుభాషిణి బంధువులు ఆమెను భర్త ఇంట్లోనే ఉంచి వెళ్లిపోయారు. ఈ క్రమంలోనే.. అనుమానం మరింత ముదిరి.. ఆమెను చంపాలని ప్లాన్ వేశాడు.. సోమవారం మధ్యాహ్నం పెట్రోల్ బంక్‌లో రెండు లీటర్ల పెట్రోల్ కొనుగోలు చేసి బైక్ లో పెట్టుకొని ఇంటికి తీసుకొచ్చాడు. వచ్చిన వెంటనే సుభాషిణిపై పెట్రోల్ పోసి తగులబెట్టాడు. ఆమె ఒక్కసారిగా కేకలు వేసుకుంటూ బయటకు పరుగెత్తింది. తనను రక్షించాలంటూ వేడుకుంది. అయితే మంటలు ఆర్పడానికి ప్రయత్నించిన వారిని కూడా హరీష్ బెదిరించాడు. ఆమె మంటల్లో కాలిపోతుండటాన్ని చూసిన తర్వాతే అక్కడ నుంచి వెళ్లిపోయాడు. ఈ క్రమంలోనే.. స్థానికులు ఆమెను కాపాడే ప్రయత్నం చేశారు. మంటలు ఆర్పి ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు తీసుకెళ్లాని సలహా ఇచ్చారు. అక్కడ నుండి గుంటూరు తరలిస్తుండగా ఆమె చనిపోయింది. ఇద్దరూ పిల్లలు తల్లిలేని బిడ్డలుగా మిగిలిపోయారు. హరీష్ ను కఠినంగా శిక్షించాలంటూ సుభాషిణీ బంధువులు బాపట్లలో ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## పసుపు బోర్డు ప్రారంభానికి అమిత్ షా

**హైదరాబాద్ పెన్ పవర్:**నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించనున్నట్లు ఎంపీ ధర్మపురి అర్వింద్తెలిపారు. సోమవారం జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డితో కలిసి ఢిల్లీలో హెూం మంత్రి అమిత్ షాను కలిశారు. కార్యాలయ ప్రారంభోత్సవ అధికారిక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్మాట్లాడుతూ.. పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవంతో పాటు బోర్డు అధికారిక లోగోను కూడా అమిత్ షా ఆవిష్కరిస్తారని వెల్లడించారు.పసుపు బోర్డు ఏర్పాటుపై ప్రధాని మోదీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమం జూన్ చివరి వారంలో ఉంటుందని స్పష్టం చేశారు. కచ్చితైన తేదీని త్వరలోనే ప్రకటిస్తామని వెల్లడించారు. రాష్ట్ర సర్కార్ సైతం ఈ విషయంలో తనవంతు పాత్రను పోషిస్తోంది. నిజామాబాద్లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని జాతీయ పసుపు బోర్డుకు కేటాయిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది.

దేశంలో పసుపు పండించే సమాజానికి సాధికారత, ఆవిష్కరణ, ప్రపంచ మార్కెట్ ప్రాప్యత, కొత్త శకానికి ప్రతీకగా ఈ లోగో ఉండనుందని ఎంపీ అర్వింద్ తెలిపారు. ఈ బోర్డు ప్రధానంగా పసుపు సాగుదారులకు ఒక మలుపుగా నిలువనుందని అర్వింద్ తెలిపారు. అలాగే సహకార సంఘాల స్ఫూర్తిని, రైతుల నేతృత్వంలోని అభివృద్ధిని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కృష్ణమ్మ ఒడిలో యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:**
అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 21న విశాఖలో 5 లక్షల మందితో 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సన్నాహాల్లో భాగంగానే ఈ నెల 11వ తేదీన బెరం పార్కు వద్ద కృష్ణమ్మ ఒడిలో యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్-ఫ్లోటింగ్ యోగాతో ప్రపంచ రికార్డును సొంతం చేసుకునేలా మెగా ఈవెంట్‌ను నిర్వహించనున్నారు అధికారులు. యోగాను ప్రతిఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకొని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేలా అవగాహన కల్పించి ప్రోత్సహించేందుకు పడవలపై యోగా మెగా ఈవెంట్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఈవెంట్‌లో భాగంగా పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు వంటి 200 వాటర్ క్రాఫ్ట్స్‌పై వెయ్యిమందితో కామన్ యోగా ప్రోటోకాల్‌తో యోగాసనాలు వేయనున్నారు. దీని ద్వారా ప్రపంచ రికార్డు సాధించేలా ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. భానుడి లేలేత కిరణాలు పరచుకొన్న వేళ ప్రకృతి రమణీయత మధ్య కనువిందుగా జరిగే ఈ కార్యక్రమానికి అందరికీ ఆహ్వానాలు పంపారు. ఈ మెగా ఈవెంట్ నిర్వహణలో జిల్లా అధికార యంత్రాంగంతో ఆయుష్ శాఖ, వైద్య ఆరోగ్యం, మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మత్స్య తదితర శాఖలతో పాటు అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ), స్విమ్మర్ల అసోసియేషన్, యోగా శిక్షణ సంస్థలు వంటివి కూడా భాగస్వామ్యం అయ్యాయి. యోగా విశిష్టతపై ప్రజలకు అవగాహన కల్పించడం ఎంత ముఖ్యమో ఇలాంటి మెగా ఈవెంట్ల విషయంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఈ నేపథ్యంలో ఈ వెంట్ జరిగే ప్రాంతంలో గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు, సుశిక్షితులైన బోట్ ఆపరేటర్లను సిద్ధం చేస్తున్నారు అధికారులు. బోట్లను పరిశీలించి వాటికి ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఇవ్వనున్నారు. నెల రోజుల వ్యవధిలో రెండు కోట్ల మందికి యోగాను నేర్పించే లక్ష్యంతో యోగాంధ్ర-2025ను ఇప్పటికే ఆవిష్కరించారు సీఎం చంద్రబాబు. ఎన్‌టీఆర్ జిల్లాలో నిత్య యోగా ద్వారా ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో పది లక్షల మందికి యోగాను నేర్పించేందుకు అయిదువేల మంది సర్టిఫైడ్ ట్రైనర్లతో కృషి చెయ్యనున్నారు. దీంట్లో ఇప్పటికే ఏడు లక్షల మంది రిజిస్టర్ అయ్యారు. పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే గాంధీ హిల్, పవిత్ర సంగమం, హరిత బెరం పార్కులో నిర్వహించగా, త్వరలో కొండపల్లి ఖిల్లాపైనా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# బోనాల సందడి షురూ....




**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలుగింటి ఆడబడుచులు జరుపుకునే ఘనమైన పండగ బోనాలు పండగ. ఆషాడం మాసం వస్తుందంటే చాలు తెలంగాణ రాష్ట్రంలో బోనాల సందడి మొదలవుతుంది. వర్షాకాలం ప్రారంభంలో ఎటువంటి సీజనల్ వ్యాధులు రాకుండా.. ప్రజలు సుఖ శాంతులతో జీవించాలంటూ అమ్మవారిని వేడుకుంటూ బోనం సమర్పించే పండగ. గోల్కొండ కోటలో అమ్మవారికి బోనాలు సమర్పించడంతో మొదలయ్యే ఈ వేడుకలు ఆషాడం మాసంలోని ఆదివారం అంగరరంగ వైభవంగా జరుపుకుంటారు. ఈ వేడుకల కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు మొదలు పెట్టింది. మరికొన్ని రోజుల్లో ఆషాడ మాసం రానుంది. ఈ నేపద్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలూ బోనాల జాతరను జరుపుకునేందుకు రెడీ అవుతున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి ఆషాడ మాసం ప్రారంభం కానుంది. అయితే మొదటి రోజే గురువారం రావడంతో జూన్ 26వ తేదీ నుంచే బోనాల సంబురాలు ప్రారంభం కానున్నాయి. ఆషాఢ మాస బోనాల ఏర్పాట్ల గురించి రివ్యూ మీటింగులో మంత్రి కొండా సురేఖ పలు సూచనలు చేశారు. జంట నగరాల్లోని మొత్తం 28 టెంపుల్స్ లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రావొద్దని.. బోనాల పండగను జరపడం కోసం ఎక్కడ లోటు లేకుండా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని.. ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ 20 కోట్ల మంజూరు చేశామని చెప్పారు. ఒకవేళ బోనాల ఏర్పాట్లకు ఈ డబ్బులు సరిపోలేదు ఇంకా కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్నీ తీసుకెళ్దామని.. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భక్తులకు ఇబ్బందులు ఎక్కడా రానివ్వకుండా ఏర్పాట్లు చేయాలనీ అధికారులకు సూచించారు. గత సంవత్సరం పొన్నం ప్రభాకర్ గారికే ఇబ్బంది వచ్చింది. ఈసారి అలాంటి సన్నివేశం మళ్ళీ రిపీట్ కావోద్దని అధికారులకి సూచిస్తున్నా అని అన్నారు మంత్రి కొండా సురేఖ. ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని.. గతంలో ఏర్పాట్లు చేసే సమయంలో జరిగిన సమస్యలను దృష్టిలో పెట్టుకుని.. మళ్ళీ జరగకుండా ఈ ఏడాది ముందస్తుగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకుని ముందుకు వెళ్ళాలని సూచించారు. జూన్ 26న ఆషాడం మాసం ప్రారంభం కానుంది. ఈ రోజు గురువారం కనుక తొలి బోనం గోల్కొండ లోని అమ్మవారికి సమర్పించడంతో బోనాల సంబురాలు ప్రారంభం అవుతాయి. తర్వాత వరసగా బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయి. ఈ సంబురాల్లో రంగం, తొట్టెల ఊరేగింపు కూడా ఉంటుంది. కనుక దేవాలయాలకు ఇచ్చే చెక్స్ రెవెన్యూ అండ్ ఎండోమెంట్ కోఆర్డినేట్ చేసుకొని పండగ లకు ముందే పనులను పూర్తి చేయాలని.. ఈ బోనాల సందర్భంలో విధులను నిర్వహించే అధికారులు.. ఉద్యోగంలా భావించకుండా.. ఒక సేవ చేస్తున్నామని భావించాలని చెప్పారు. ఎందుకంటే సాంస్కృతిక కార్యక్రమాలు దైవ చింతనతో జరగాలని అన్నారు. అదే విధంగా బోనాల జాతరలో విధులను నిర్వహించే పోలీస్ సిబ్బంది.. లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఇబ్బందులు లేకుండా అన్ని రకాల డిపార్ట్మెంట్ లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మొత్తం మీద ఈ బోనాల జాతరలో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో భక్తులు వస్తారని.. కనుక ఎటువంటి తలెత్తకుండా.. ఏర్పాట్లలో ఎక్కడ లోపం లేకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు మంత్రి కొండా సురేఖ.

# కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:**
జూన్ 11, 2025 (బుధవారం) కాళేశ్వరం కమిషన్ ఎదుట తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హాజరుకానున్నారు. ఇప్పటికే ఈ జ్యుడీషియల్ కమిషన్ ఎదుట ఇరిగేషన్ అధికారులు, మాజీ అధికారులు, మాజీ ఆర్థికమంత్రి ఈటల రాజేందర్, మాజీ ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. ఇప్పుడు మాజీ సీఎం కేసీఆర్ హాజరుకానున్నారు. కమిషన్ ఏం ప్రశ్నలు వేస్తుంది? అందుకు కేసీఆర్ ఏం సమాధానాలు చెబుతారు? ఆ తర్వాత ఆయన మీడియా ముందు మాట్లాడతారా? ఒకవేళ మాట్లాడితే ఏం మాట్లాడతారు? అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలు, రూపకల్పన, నిర్మాణం, నాణ్యతా లోపాలు, నిర్మాణ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు, వాటి వెనుక దాగి ఉన్న అక్రమాలు వంటి విషయాలపై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్ వేసింది. ఈ కమిషన్‌కు భారతదేశపు మొట్టమొదటి లోక్‌పాల్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అయిన పినాకి చంద్ర ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు.ఈ కమిషన్ ఇప్పటికే వంద మందికిపైగా కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన ఇంజనీర్లు, రిటైర్ అయిన మాజీ ఇంజనీర్లు, ఆర్థిక శాఖ అధికారులను, కాగ్ (%జూా+%) అధికారులతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టుతో పరోక్షంగా, ప్రత్యక్షంగా సంబంధం ఉన్న అధికారులను విచారించింది. ఆ తర్వాత మాజీ ఆర్థికమంత్రి, ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను జూన్ 6, 2025న కమిషన్ విచారణ జరిపింది. జూన్ 9, 2025న మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్ రావును విచారణ జరిపింది. ఇక ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను జూన్ 11, 2025న విచారణకు రావాలని నోటీసులు పంపింది. అయితే, తొలుత కేసీఆర్‌ను జూన్ 5వ తేదీన హాజరు కావాలని నోటీసులు పంపగా, కేసీఆర్ విజ్ఞప్తి చేయగా జూన్ 11వ తేదీకి విచారణను వాయిదా వేసింది. అధికారులను విచారణ జరిపిన సమయంలో, కాళేశ్వరం ప్రాజెక్టు కీలక నిర్ణయాలన్నీ నాటి సీఎం కేసీఆర్ వద్దే జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే తాము పని చేశామని చెప్పడంతో కమిషన్ కేసీఆర్‌ను విచారణ జరపాలని నిర్ణయించి, ఆ మేరకు నోటీసులు జారీ చేసింది.ప్రపంచంలో అరుదైన ఇంజనీరింగ్ అద్భుతమని బీఆర్ఎస్ ప్రచారం చేయగా, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రచారం చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం ప్రాజెక్టులోని లక్ష్మి బ్యారేజీ (మేడిగడ్డ)లోని ఏడో బ్లాక్‌లోని 16 నుంచి 21 పిల్లర్లు కుంగిపోయాయి. దీంతో బ్యారేజీలోని కొంత భాగం దెబ్బతిని, నీరు లీక్ అయ్యింది. దీనిపై విచారణ జరిపిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (%చీణూా%) అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో కూడా లోపాలు ఉన్నాయని చెప్పింది. మేడిగడ్డ బ్యారేజీలో ఉన్న డిజైన్, నిర్మాణ లోపాలు అన్నారం (సరస్వతి), సుందిళ్ల (పార్వతి) బ్యారేజీలలో కూడా ఉన్నట్లు %చీణూా% గుర్తించింది. ఈ బ్యారేజీలలో కూడా "డిస్ట్రెస్ కండిషన్స్" (నష్టం సూచనలు), లీకేజీలు కనిపించాయని పేర్కొంది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద మానవ నిర్మిత విపత్తు అని ప్రకటన చేసింది. దీనిపై జ్యుడీషియల్ కమిషన్ ద్వారా విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొంది.అయితే, దీనిపై బీఆర్ఎస్ నేతలు ఎదురు దాడికి దిగారు. కాళేశ్వరం తెలంగాణకు జీవనాడి అని, తమ పార్టీని అప్రతిష్ట పాలు చేసే కుట్రగా మాజీ మంత్రి హరీశ్ రావు కమిషన్ ఎదుట హాజరైన అనంతరం వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ, కేసీఆర్‌ను అప్రతిష్ట పాలు చేసే కుట్రగా అభివర్ణించారు. భాక్రానంగల్, నాగార్జున సాగర్ వంటి ప్రాజెక్టులను దశాబ్దాలుగా పూర్తి చేయలేకపోయిన కాంగ్రెస్ పార్టీ, అతి తక్కువ కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేశారన్న దుగ్ధతో ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఇలా కాళేశ్వరం ప్రాజెక్టు రెండు పార్టీల మధ్య రాజకీయ యుద్ధానికి తెర లేపింది. ఈ క్రమంలోనే కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ఎదుట ఏం మాట్లాడతారు? ఆ తర్వాత మీడియాతో మాట్లాడతారా? ఏం మాట్లడాతారు? అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యేందుకు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ చాలా హెూం వర్క్ చేశారు. పలు సార్లు కాళేశ్వరం ప్రాజెక్టు మాజీ ఇంజనీర్లు, నీటి పారుదల రంగ నిపుణులు, మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్ రావుతో సమావేశమై చర్చించారు. నాడు ప్రాజెక్టు ప్రణాళిక దశ నుంచి పూర్తయ్యే వరకు తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకున్నారు. రాజకీయంగా ఎలా ఎదుర్కోవాలన్న అంశంపైన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోను, హరీశ్ రావుతోను చర్చించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ చేసిన విచారణ అంశాలు, ఇప్పటివరకు జరిగిన పరిణమాల వివరాలు, కమిషన్ ఎదుట హాజరయినప్పుడు హరీశ్ రావును సంధించిన ప్రశ్నలు- వాటి సమాధానాలపైన చర్చ జరిగినట్లు సమాచారం. విచారణకు హాజరయ్యే ముందు అంటే బుధవారం మరో దఫా తెలంగాణ భవన్‌లో పార్టీ సీనియర్ నేతలతో చర్చించిన తర్వాత బీఆర్‌కే భవన్‌లోని కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు కోటి భీమా



**హైదరాబాద్ పెన్ పవర్:**
విద్యుత్ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని 50 వేల మంది విద్యుత్ ఉద్యోగులకు రూ.1 కోటి ప్రమాద బీమా సౌకర్యం కల్పించారు. ఇన్సూరెన్స్ పథకం కోసం బ్యాంకర్లతో ఒప్పందం చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమం అని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా బ్యాంకర్లతో మంగళవారం ఒప్పందం అనంతరం సభలో పాల్గొని ఆయన ప్రసంగించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజల కోసం పనిచేసే సంస్థల్లో విద్యుత్ సంస్థ కీలకం. ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది కుటుంబాలు, వారి యోగ క్షేమాల గురించి ఆలోచించి ఈ ప్రమాద బీమా పథకం తీసుకొచ్చాం. ఈ నిర్ణయం వ్యక్తిగతంగా నాకు బాగా తృప్తిని ఇచ్చింది. విద్యుత్ శాఖ లో పనిచేసే ఉద్యోగులు ఎంతగానో శ్రమిస్తారు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో తమ ప్రాణాలు అడ్డంపెట్టి విధుల్లో పాల్గొంటారు. అందుకే వారి కుటుంబాల యోగక్షేమాల కోసం ఈ ప్రమాద బీమా పథకాన్నితీసుకువచ్చాం. రాష్ట్ర జిడిపి పెరుగుదలకు ఇందనంగా ఉపయోగపడే ప్రధాన శాఖ విద్యుత్ శాఖ. లైన్ మెన్ మొదలు సీఎండీ స్థాయి వరకు పనిచేసే ఉద్యోగులకు ఇతర శాఖల ఉద్యోగుల తరహాలోనే కుటుంబాలు ఉంటాయి. వారి హెూదాలు వేరైనా కుటుంబం విషయం వచ్చేసరికి వారికి అనుబంధం, బాధ్యత ఉంటుందన్నారు. అనుకోని ప్రమాదం జరిగి ఇంటి పెద్దకు ఊహించని పరిస్థితిలో ఉంటే ఆ కుటుంబం తలకిందులవుతుంది. ఆ పరిస్థితులు ఏర్పడ వద్దని కోరుకుంటున్నాం. అయితే అనుకోకుండా ఏమైనా జరిగితే ఆ కుటుంబాలు కఠిన పరిస్థితులు ఎదుర్కోకుండా ఉండడానికే ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకొచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 'విద్యుత్తు సిబ్బందిలో నమ్మకం, ఆత్మస్థైర్యం ఇవ్వడం కోసం ఈ పథకాన్ని తీసుకువచ్చాం. ఇలాంటి చర్యలతో ప్రభుత్వం పైన నమ్మకం కలుగుతుంది. %జూఎఱ% లో ఖాతా తెరిచిన విద్యుత్ ఉద్యోగులకు కేవలం ప్రమాద బీమానే కాకుండా పెళ్లి, చదువుకు ఆర్థిక సహాయంలో లోన్స్ ఇచ్చి చేయూతను ఇవ్వనున్నారు. అనుకోని ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి 80 లక్షల పరిహారం వస్తుంది. ఈ ఖాతా తెరిచిన ఉద్యోగులు అకౌంట్ లో జీరో బ్యాలెన్స్ ఉన్నా సేవలు వినియోగించుకోవచ్చు, చెక్ బుక్, ఏటీఎం కార్డు లాంటి సేవల పైన ఎటువంటి చార్జెస్ ఉండవు. సహజ మరణం పొందితే 10 లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుంది. ఉద్యోగితోపాటు నలుగురు కుటుంబ సభ్యులకు కలిపి 20 లక్షల వరకు బీమా సౌకర్యం వర్తిస్తుందని' భట్టి విక్రమార్క తెలిపారు. ఏ ఉత్పత్తి జరగాలన్నా విద్యుత్ అనివార్యం, రాష్ట్ర దేశ అభివృద్ధికి అత్యంత ఎక్కువగా ఉపయోగపడే శాఖ విద్యుత్ శాఖ. మనిషి బతకడానికి అవసరమయ్యే ఆక్సిజన్ కొద్దిసేపు ఆగితే ఎంత ప్రమాదమో విద్యుత్ సరఫరా కొద్దిసేపు ఆగినా ప్రమాదం అన్న పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. 2023 తో పోలిస్తే 2025లో డిమాండ్ 17,162 మెగావాట్లు వచ్చింది. 2000 మెగావాట్ల డిమాండ్ అదనంగా పెరిగింది. 2025 న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీ తెచ్చాం. విద్యుత్ వాడుకోవడమే కాకుండా దేశవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వనరుల సమీకరణకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.